# కా॥ పి. జశ్వంతరావు సంస్మరణసభ

**నెల్లూరు, 1-11-2020 :**

సిపిఐ(ఎం-ఎల్) కేంద్ర కార్యదర్శివర్గ సభ్యులు కా॥ పి. జశ్వంతరావు సంస్మరణ సభ పార్టీ జిల్లాకమిటి ఆధ్వర్యంలో నెల్లూరు సండే మార్కెట్ కమిటీ హాలులో 1-11-20న జరిగింది.

సిపిఐ(ఎం-ఎల్) రాష్ట్ర నాయకులు కా॥ జె. కిషోర్‌బాబు ఈ సభలో మాట్లాడుతూ ఎమర్జెన్సీకి ముందు వైద్య విద్య పూర్తిచేసిన జశ్వంతరావు అర్థశాస్త్రాన్ని అధ్యయనం చేసి మార్క్సిస్టు, లెనినిస్టు విశ్లేషకులుగా గుర్తింపు పొందారన్నారు. 1978 నుంచి 'జనశక్తి', 'ముక్తిగామి', 'క్లాస్‌స్ట్రగుల్' పత్రికలకు సంపాదకత్వం వహిస్తూ అసంఖ్యాక విశ్లేషణాత్మక వ్యాసాలు రాశారన్నారు. అనేక సభల్లో ఉపన్యాసాలు ఇచ్చారని, మన దేశంలో సామ్రాజ్యవాద దోపిడీ, చౌరబాటు ఏవిధంగా వుందో కళ్ళకు కట్టినట్లు తెలిపేవారని గుర్తుచేస్తూ నివాళులు అర్పించారు. దోపిడీకి వ్యతిరేకంగా నిలబడాలనే చైతన్యంతో, నూతన ప్రజాస్వామిక వ్యవస్థను సాధించుకోవాలనే లక్ష్యంతో ముందుకు కదలడమే కా॥ జశ్వంతరావుకు మనమిచ్చే అసలైన నివాళిగా పేర్కొన్నారు.

ఈ సభలో ఇంకా పార్టీ జిల్లా నాయకులు కా॥ ఎల్. లక్ష్మీరెడ్డి, ఎంసిపిఐ నాయకులు కా॥ వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఈ సభకు రైతుకూలీ సంఘం(ఆం.ప్ర.) జిల్లా కార్యదర్శి కా॥ సునీత అధ్యక్షత వహించారు.

★ ★ ★